RR Main-1 (1-12 -25):RR Main-1 (1-12 -25).qxd 12/1/2025 12:13 AM Page 1






రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మండల కార్యాలయాల సముదాయం



మండల స్త్రీశక్తి భవనం ముందు వదిలివెళ్లిన ఖాళీమద్యం సీసాలు

**పూడూరు, నవంబరు 30, ప్రభాతవార్త :** ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పూర్తిస్థాయి భవనాలను నిర్మించినా నిరుపయోగంలో ఉండడంతో అవికాస్త అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా నిలుస్తున్నాయన్న విమర్శలు మండల ప్రజల నుండి వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్షమో? లేక పాలకవ్యవస్థ ఆలసత్వమో తెలియదుకాని కొన్ని కార్యాలయాల్లో సరియైన వసతులులేక కొంత, మరికొన్ని కార్యాలయల సముదాయ ప్రహరీ గోడ ప్రధానగేట్లకు తాళాలు వేయక రాత్రిసమయంలో అసాంఘీక శక్తులవల్ల దుర్గంధపు వాసనవెదజల్లుతోందన్న వాదనలు ఉన్నాయి. ఈ పరిస్థితి ఎక్కడోకాదు. వికారాబాద్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ భవనాల దుస్థితి. మండల కేంద్రంలో తహశీల్దారు, మండల ప్రజాపరిషత్తు, మండల మానవవనరుల కేంద్రం, మండల మహిళా సమాఖ్య భవనం, రైతువేదిక, స్త్రీశక్తి ఉపాధిహామీ భవనం, గృహ నిర్మాణ, వికలాంగుల కమ్యూనిటీ భవనం తదితర కార్యాలయాలకోసం పూడూరు గ్రామంలో ఒకేచోట స్థలాన్ని కేటాయించి గతంలో ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి పూర్తిస్థాయి భవనాలను నిర్మించింది. అయితే 2013లో ఇదే సముదాయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయంలో స్త్రీశక్తి ఉపాధిహామీ భవనంకోసం ఎంజిఎన్ ఆర్ఇజిఎస్, జడ్పిజిఎఫ్ క్రింద రూ.30 లక్షల అంచనాతో నిధులు మంజూరీచేసి నిర్మాణాన్ని పూర్తి చేసిన అనంతరం అందులో ఉపాధిహామీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అయితే ఇక్కడ సిగ్నల్స్ సరిగ్గా రావడం లేదని, ఉపాధిహామీకి సంబంధించిన డాటా ఎంట్రీ చేయడంలో ఇబ్బందులు కలుగుతున్నాయన్న ఉద్దేశంతో ఈకార్యాలయాన్ని సుమారు



# రెండో విడత షురూ..

### తొలి రోజు 184 నామినేషన్లు
### వార్డు సభ్యులకు 182
### మొదటి విడతలో సర్పంచ్‌లకు 1,384 నామినేషన్‌లు
### వార్డు సభ్యులకు 4,379

**వికారాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త :** రెండవ విడత నామినేషన్‌ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. రెండవ విడతలో 8 మండలాల్లోని గ్రామ పంచాయితీల సర్పంచ్‌ల నామినేషన్లు తొలి రోజు 184 దాఖలు కాగా, వార్డు సభ్యులకు గాను 182 నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. వికారాబాద్ మండలంలోని గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకు 30 నామినేషన్‌లు, ధారూరు మండలం 35, మోమిన్‌పేట్ మండలం 30, నవాబుపేట్ మండలం 35, బంట్వారం మండలం 8, మర్పల్లి మండలం 25, కోట్‌పల్లి మండలం 21 నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. వారుడ్డ సభ్యులకు గాను వికారాబాద్ మండలం 23, ధారూరు మండలం 17, మోమిన్‌పేట్ మండలం 52, నవాబుపేట్ మండలం 49, బంట్వారం మండలం 12, మర్పల్లి మండలం 21, కోట్‌పల్లి మండలం 8 నామినేషన్‌లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు.

గ్రామపంచాయతీ ఎన్నికలలో తొలి దశ నామినేషన్ల ఘట్టం పూర్తయింది. తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలో 8 మండలాల్లో 262 జీపీలు ఉండగా మొత్తం నామినేషన్లు 1384 దాఖలైనాయి. చివరి రోజు శనివారం రాత్రి 10 గంటల వరకు 1043 నామినేషన్లు వేయడం గమనార్హం. అత్యధికంగా పెద్దేముల్‌లో 38 జీపీలకు 221 నామినేషన్లు వచ్చాయి. చివరి రోజు 154 నామినేషన్లు వేశారు. బషీరాబాద్ మండలంలో 39 గ్రామ పంచాయతీలకు చివరి రోజు 170 మంది సర్పంచ్ అభ్యర్థులు నామి నేషన్లు వేయగా మొత్తం 208 నామినేషన్లు వచ్చాయి. తాండూరు మండలంలో 33 గ్రామ పంచాయతీలకు

## కరీంపూర్ కార్యదర్శి సస్పెన్షన్

### -ఉత్తర్వులు జారీ చేసిన డిపివో జయసుధ

**వికారాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త :** జిల్లాలోని కోట్‌పల్లి మండలం కరీంపూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎండి ఖాజా హమీదుద్దీన్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా పంచాయితీ అధికారి జయసుధ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ పంచాయితీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గాను జిల్లా ఎన్నికల అధికారి ఆదేశానుసారం ఈ చర్యలు తీసకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సర్పంచ్ అభ్యర్థులకు టెన్షన్



# ప్రచారానికి 10 రోజులే

**షాద్‌నగర్, నవంబరు 30, ప్రభాతవార్త :** షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో పంచయాతీ ఎన్నికల వేడి రాజుకుంటోంది. ఒకవైపు పోలీసు అధికారుల భద్రతా చర్యలు, ఎన్నికల అధికారులు పోలింగ్ ఏర్పాట్లలో నిమగ్నమై ఉండగా.. వివిధ పార్టీల నేతల వ్యూహప్రతివ్యూహాలతో షాద్‌నగర్ రాజకీయం రసకందాయంగా మారుతోంది. కొత్తూరు, కొందుర్గ, చౌదరిగూడెం, కేశంపేట, నందిగామ, చౌదరిగూడ, ఫరూక్‌నగర్ మండలాల్లోని 153..పంచాయతీలు, 1130 వార్డులకు తొలి విడతలో డిసెంబరు 11వ తేదీన పోలింగ్ జరగనుంది. అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుంది. సర్పంచ్ పదవులకు 303 మంది, వార్డు సభ్యుడి పదవుకి 1130 మంది నిమినేషన్లు దాఖలు చేశారు. వచ్చే నెల 4తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుండటంతో ఎంతమంది బరిలో నిలవనున్నారో తేలనుంది. మరోవైపు పోలింగ్‌కు కచ్చితంగా 11 రోజులే వ్యవ్యధి ఉంది. పోలింగ్‌కు 24 గంటల ముందే ప్రచారానికి పులిస్టాప్ పెట్టాలి. సోమవారం నుంచి కచ్చితంగా పదిరోజులే వ్యవధి ఉండతంతో అభ్యర్థుల్లో ఆరాటం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో పోటీలో నిలిచే అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవటానికి ఏ చిన్న అవకాస్నీ వదలకుండా సద్వినియోగం చేసుకోవటానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఐదేళ్లపాటు కొనసాగే పంచాయతీ పగ్గాలు చేతికి రావాలంటే ఓటరు దేవుళ్ల కటాక్షం ఉండాల్సిందే. వారిని ఆకర్షించటానికి మందిమార్బలంతో ప్రచారానికి తెరలేపుతున్నారు. ఎన్నికలు ముగిసే వరకూ అనుచర గణాన్ని వెంటతిప్పుకోవటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా కార్యకర్తలను ఖుషీ చేయటానికి వారికి కావాల్సిన అవసరాలు తీర్చటానికి రంగం సిద్ధం చేస్తున్నారు. దీంతోపాటు ఓటర్లకు తాయిలాలు పంపిణీకి కూడా చాపకింద నీరులా రహస్య కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఐదేళ్ల తర్వాత జరుగుతున్న పంచాయతీ ఎన్నికలను అటు అధికారపార్టీ, ఇటు బిఆర్ఎస్ ప్రతిష్టాత్మంగా తీసుకుంటున్నాయి. పార్టీ రహితంగా జరుగుతున్న పల్లె పోరులో స్థానికంగా ఆ పార్టీలకు చెందిన నాయకులు, మద్దతుదారుల ప్రభావమే కీలకంగా ఉంటుంది. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత తొలిసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయిలో పట్టు పెంచుకోవటానికి ఇదే అదునుగా భావిస్తోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థిని గెలిపిస్తే గ్రమాభివృద్ధికి మార్గం సుగమనం అవుతుందని కాంగ్రెస్ వర్గాలు లోపాయికారిగా ఇంటింట ప్రచారం చేస్తున్నారు. గత పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఆరు మండలాల పరిధిలోని 153 పంచాయతీలలో 100కు పైగా పంచాయతీలను కైవసం చేసుకున్న బిఆర్ఎస్ ఈ ఎన్నికలలో తన పట్టు జారిపోకుండా చూసుకోవాలని పట్టుదలతో ఉంది. బిజెపి కూడా ఎంతో కొంత శాతం ఓట్ల శాతం పెంచుకోవటానికి గట్టి ప్రయత్నాలే చేస్తోంది.

### షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నికల సమరానికి తొలి విడతలోనే ముహూర్తం
### 153 పంచాయతీలకు 11న పోలింగ్ ఏర్పాట్లు
### పట్టు కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ హోరాహోరీ
### తాయిలాల పంపిణీలో తగ్గేదేలే అంటున్న ఆశావహులు
### డిమాండ్ ఉన్న పంచాయతీల్లో రూ.కోటికి పైగా పెట్టుబడి
### చిన్న తండాల్లో సైతం రూ.25 లక్షల వరకూ ఖర్చుకు సిద్ధం

**గిప్ప పట్టు..ఓటు గుద్దు**

ఇందులో భాగంగా అభ్యర్థులకు వచ్చే గుర్తును బట్టి ఈసారి తాయిలాల పంపిణీ ఉంటుందని పొలిటికల టాక్. ప్రతిష్టాత్మకంగా ఉన్న పంచాయతీలో ఓటర్లను ఆకర్షించటానికి ఎంత ఖర్చు అయినా తగ్గేదేలే అంటున్నారు కొందరు ఆశావహులు. చిన్నారులకు కాళ్లకు వెండి పట్టాలు ఇవ్వడానికి సైతం వెనకాడటంలేదంటే సర్పంచ్ కుర్చీపై పట్టు కోసం పోటీ ఏ విధంగా ఉందో మిగతా 2లో

## ఎందుకింత గోప్యం..?

### మీడియాకు అందని ఎన్నికల సమాచారం..
### షాద్‌నగర్‌లో అధికారుల తీరిదీ..

**షాద్‌నగర్, నవంబరు 30, ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికలు వచ్చాయి.. గ్రామీణ ప్రాంతాలలో పండుగ వాతావరణం తెచ్చాయి.. ఎన్నికలు ఎలా జరుగుతున్నాయి.. ఈ గ్రామంలో ఎవరు పోటీ చేస్తున్నారు.. ఏ పార్టీ నుంచి ఎవరు రంగంలో ఉన్నారు.. ఇవన్నీ జనాలకు ఎంతో ఆసక్తికరమైన విషయాలు.. రాజకీయాలపై ప్రతి ఒక్కరికి ఆసక్తి ఉంటుంది. సర్పంచ్ ఎన్నికలు అయితే గ్రామీణ ప్రాంతాలలో కూడా ఆసక్తి కనబడుతుంది.. అయితే నామినేషన్ల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి అభ్యర్థుల గెలుపు దాకా వీటన్నిటిని బాధ్యతగా జనంలోకి తీసుకెళ్లే పాత్ర మీడియా పోషిస్తుంది. కానీ మీడియా ఎప్పటికప్పుడు తాజా విషయాలను సమాచారం ఇవ్వాల్సిన అధికారులు పూర్తిస్థాయిలో నిరక్ష్యం వహిస్తున్నారు. ఎన్నికల సమాచారం విషయంలో మీడియాను పూర్తిగా దూరం పెట్టారు.. ఎందుకు వివక్ష.. మీడియాపై ఏమిటి కక్ష.. అనే ప్రశ్న ఇటు మీడియా ప్రతినిధుల నుంచి, ఆటు జనం నుంచి ఎదురవుతుంది. ఇక్కడి అధికారుల తీరును పరిశీలిస్తే.. ఎక్కడ సమాచారం..? ఈనెల 27వ తేదీన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది.. శనివారానికి ఈ ప్రక్రియ పూర్తయింది.. కానీ ఇప్పటి దాకా గ్రామాలలో ఎన్ని నామినేషన్లు పడ్డాయి..? మండలాల వారిగా మొత్తం నామినేషన్లు ఎన్ని..? ఇలాంటి ఏ సమాచారం కూడా మీడియాకు లేదు.. శనివారం నామినేషన్ల ప్రక్రియ మొత్తం పూర్తయింది. ఎంతమంది అభ్యర్థులు బరిలో ఉన్నారు అన్న సమాచారం మీడియాతో ఇవ్వాల్సి ఉంది. ఇప్పటిదాకా ఏ మీడియా ప్రతినిధికి కూడా దీనికి సంబంధించిన సమాచారం లేదు. మరి అధికారులు ఏం చేస్తున్నట్లు..? నియోజకవర్గ వారీగా నామినేషన్ల స్వీకరించేందుకు రెండు మూడు గ్రామాలకు ఒకటి చొప్పున నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగానే స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి ఎందుకు సంబంధించిన సమాచారం రావట్లేదు.. కానీ ఈ సమాచారాన్ని మీడియాకు అందించడంలో అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారు. ప్రతి మిగతా 2లో



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## భార్యపై సలిక పారతో దాడి

### అక్కడికక్కడే మృతి - పెద్దేముల్ తండాలో దారుణం

**పెద్దేముల్, నవంబరు 30, ప్రభాతవార్త:** కట్టుకున్న భార్యను భర్త హత్య చేసిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం... పెద్దేముల్ మండల పరిధిలోని పెద్దేముల్ తండాకు చెందిన చౌహన్ రవి భార్య అనిత (35)కు ఇద్దరు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. చౌహన్ రవి ఆరోగ్యం బాగలేక ఆదివారం తన భార్య అనితతో గొడవపడ్డాడు. ఇంట్లో ఉన్న సలిక పారతో దాడికిపాల్పడ్డాడు. అమె అక్కడికక్కడే మృతిచెందింది. సమాచారం పోలీసులకు తెలియడంతో తాండూరు డిఎస్‌పి నర్సింగ్ యాదయ్య, సిఐ ప్రవీన్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ శంకర్ పోలీసు సిబ్బంది పెద్దేముల్ తాండాలో సంఘటన స్థలాన్ని పరిశీలించి వెంటనే క్లూస్ టీంతో దర్యాపు జరిపి కేసు నమోదు చేశారు. మృతురాలి తమ్ముడు కేతావత్ క్రిష్ణ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

# గ్రేటర్, మున్సిపల్ ఎన్నికలే టార్గెట్

### జిల్లాలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తాం
### డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 30, ప్రభాతవార్త :** రానున్న గ్రేటర్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ ముందుకు వెళ్లనున్నట్లు, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) నూతన అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. అయితే ప్రస్తుత పరిస్థితితులు రాజకీయంగా భిన్నంగా ఉన్నాయని గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిన వారు ప్రజల్లో తిరుగుతుంటే..గెలిచిన వారు మాత్రం వారి ఆఫీస్‌లకే, వారి స్వతం పనులకే పరిమితం అవుతున్నారని, నియోజకవర్గాల సమస్యలు, ప్రజలను పట్టించుకోవటం లేదని, వాటిని ప్రభుత్వాల దృష్టికి తీసుకవెళ్లటం లేదని, ప్రజలు ప్రజాప్రతినిధులుగా వారిని ఎన్నుకున్నది ఎందుకని ఆయన ఎద్దేవా చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి(బిఆర్ఎస్)పై, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్(బిజెపి)పై పరోక్షంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా ..ఆదివారం మేడ్చల్ జిల్లా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) నూతన అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను జిల్లా డిసిసి అధ్యక్షులుగా (జిల్లా అధికార పార్టీ సారధిగ) నియమించినందుకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీకి, ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేకు, సిఎం రేవంత్‌రెడ్డికి, టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సహ కరించిన పార్టీ నాయకులకు ఆయన దన్యవాదాలు తెలియజేశారు. 2026లో జరిగే నగర గ్రేటర్ మున్సిపల్, మున్సిపాల్టీల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేలా కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మేయర్, కార్పొరేటర్ల గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యచరణ చేసు కుని ముందుకు వెళతామన్నారు. జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్‌చార్జిల, పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో రానున్న స్థానిక మున్సిపల్ గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు పార్టీ కార్యక్రమాలను తీసుకవెళతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళతామని, ఇందిరమ్మ ఇళ్లను నిరుపేదలకు అందేలా పక్కా ఇళ్లు నిర్మించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుదన్నారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు ఫామ్‌హౌజ్‌లకు, క్యాంపు ఆఫీస్‌లకే పరిమితం అయ్యారని, మాజీ మంత్రి కెటిఆర్ నగరంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిగతా 2లో

## రైళ్లలో టీసీల చేతివాటం!

**హైదరాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త:** ఏసీ బెర్త్‌కు రూ.1000.. నాన్ ఏసీ బెర్త్ రూ. 500. ఇవి టికెట్ చార్జీలు కాదు. వెయిటింగ్ లిస్ట్ ప్రయాణీకులు బెర్తులుకావాలంటే టికెట్ కలెక్టర్లకు (టీసీలకు) సమర్పించుకోవలసిన ఆమ్యామ్యాలు. ప్రయాణికుల డిమాండ్ ఎక్కువగా ఉన్న రైళ్లు, కొన్ని ప్రత్యేక రైళ్లలో ఈ తరహా బేరాలు జోరుగా సాగుతున్నాయి. టీసీలే స్వయంగా డబ్బులు తీసుకొని బెర్తులు కట్టబెట్టడంతో వెయిటింగ్‌లిస్ట్‌లో ఉన్న వారు నిశ్చింతంగా ప్రయాణం చేస్తున్నారు. నిజానికి టికెట్ నిర్ధారణ అయితే తప్ప ట్రైన్‌లో ప్రయాణం చేసేందుకు అవకాశం లేదు. ప్రతి ట్రైన్ బయలుదేరడానికి 4 గంటల ముందు ప్రయాణి కుల జాబితా విడుదల అవుతుంది. ఆ జాబితాలో ఉన్న వాళ్లు మాత్రమే రిజర్వేషన్ లభించిన ప్రయా ణికులు, కానీ ప్రతి ట్రైన్‌కు వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికులు ఉంటారు. చార్ట్ (జాబితా) సిద్ధమైన తరువాత వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికులు తమ టికెట్లను రద్దు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసినవారికి టికెట్ డబ్బులు వారి ఖాతాలోకి ఆటోమేటిక్‌గా రీఫండ్ అవుతాయి. కానీ కొందరు మిగతా 2లో



### అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న గిరిపుత్రుడు

# ఒంటి చేత్తో పతకాల వేట

### కూలీ పనులుచేసుకునే కుటుంబం నుంచి.. దివ్యాంగుల క్రికెట్ జాతీయ జట్టుకు కెప్టెన్

### జాతీయ స్థాయిలో 9, అంతర్జాతీయ స్థాయిలో ఆరు క్రీడా పురస్కారాలు



**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), నవంబరు 30, ప్రభాతవార్త :** మారుమూల ప్రాంతంలో, సామాజికంగా వెనుకబడిన వర్గం నుంచి వచ్చిన ధీరావత్ మహేశ్ జాతీయ స్థాయికి ఎదిగాడు. పేదరికం, వెనుకబాటుతనం అతడి అకుంఠిత దీక్ష, పట్టుదల ముందు సాగిలపడ్డాయి. తనకున్న అంగవికలత్వాన్ని తలుచుకొని బాధపడకుండా ఆసక్తి ఉన్న క్రీడారంగంలోకి అడుగుపెట్టాడు. కఠోర సాధనతో గుర్తింపు తెచ్చుకున్నాడు. వాలీబాల్, క్రికెట్ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించి అంతర్జాతీయ స్థాయిలోనూ తనదైన ముద్ర వేశాడు. ఎన్నో అవార్డులు కైవసం చేసుకున్నాడు. డిసెంబరు 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు శ్రీలంకలో జరిగే ఏషియన్ ఛాంపియన్ షిప్‌కు త్రోబాల్ కెప్టెన్‌గా ధీరావత్ మహేశ్ పాల్గొంటున్నాడు. పారా స్పోర్ట్సు తెలంగాణ అసోసిషియేషన్, పారా స్పోర్ట్సు-ఒలంఫిక్స్‌లో పాల్గొనటానికి లక్ష్యంగా క్రీడా పోటీల్లో రాణించటానికి విశేష కృషి చేస్తున్నాడు

**ఆరేళ్ల వయసులో అంతులేని విషాదం**

మేడ్చల్ జిల్లా శామీర్‌పేట ఉమ్మడి మండలం (మూడుచింతలపల్లి మండలం)లోని లింగాపూర్ తండ గ్రామానికి చెందిన ధీరావత్ రాంచందర్-ధీరావత్ బుజ్జిల కుమారుడు ధీరావత్ మహేశ్ (దివ్యాంగుడు) ఇంటర్ వరకు చదువుకున్నారు. తండ్రి గార్డెన్‌లో వాచ్‌మెన్‌గా తల్లి కూలీ పనులు చేస్తూ ఉండటం, సోదరుడు నరేశ్ సెంట్రింగ్ పనిచేస్తుంటాడు. అయితే ఆరేళ్ల వయసులోనే ప్రమాద వశాత్తు కింద పడి కుడిచేతికి తీవ్రగాయం అయినట్లు, నాటువైద్యం చేయటంతో మరింత సమస్యగా మారి ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించగ చేతి భాగం మోచేతి వరకు ఇన్‌ఫెక్షన్ ఉందని ప్రాణాంతకంగ ప్రమాదకరంగ ఉన్నట్లు మోచేతి వరకు చేతి భాగాన్ని వైద్యులు తొలగించారు.

**చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి**

పేద కుటుంబంగా ఉన్నప్పటికీ ఇంటర్ వరకు చదివి కొన్నాళ్ల పాటు రెండున్నర సంవత్సరాల పాటు ఉద్యోగం మార్కెటింగ్ చేస్తూ గడిపారు. మిగతా 2లో



ఆ నిరుపేదింట పుట్టిన గిరి పుత్రుడ్ని విధి కాటేంది. ఓ దుర్ఘటనలో ఒక చేయి కోల్పోయాడు. అయినా మొక్కవోని ఆత్మవిశ్వాసాన్ని గుండెల నిండా నింపుకున్నాడు. విధాత రాసిన రాతను చెరిపేసి తన తలరాతను తానే తిరగరాసుకున్నాడు. ఒంటి చేత్తోనే అటు క్రికెట్, ఇటు వాలీబాల్, ఇటు త్రోబాల్ క్రీడలలో రాణిస్తూ పతకాల పంట పండిస్తున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో మన జట్టుకు కెప్టెన్‌గా ఉంటూ మన దేశం గర్వించే విధంగా విజయపతాకాన్ని ఎగురవేస్తున్నాడు.

## కెవిసిఎస్ విద్యార్థికి రాష్ట్ర స్థాయి అవార్డు

-- అభినందించిన పాఠశాల యాజమాన్యం..

**తాండూరు, నవంబరు 30, ప్రభాతవార్త:** తాండూరు పట్టణం పోట్లీ మహారాజ్ దేవాలయ ప్రాంగణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలో ప్రతిభ కనబరిచి సత్తాచాటాడు. ఆదివారం హైదరాబాద్‌లోని కోఠిలో ఉన్న గుజరాతీ మహా విద్యాలయలో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పోటీలో కేవీసీఎస్‌లో చదువుతున్న 6వ తరగతి విద్యార్థి జి. కార్తికేయ ద్వితీయ స్థానంలో నిలిచాడు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీలలో కార్తికేయ రెండో స్థానంలో నిలిచి అతిథుల చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రం అందుకున్నారు.



రాష్ట్ర స్థాయిలో అవార్డు సాధించిన 6వ తరగతి విద్యార్థి కార్తికేయ.

కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో చదువుతన్న కార్తికేయ రాష్ట్ర స్థాయి అవార్డు సాధించడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్, యాజమాన్యం, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు.


## ఒకరి రక్తదానం ఇంకొకరికి ప్రాణదానం

మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్



**కేశంపేట, నవంబరు 30, ప్రభాతవార్త:** ఒకరిచ్చే రక్తదానం ఇంకొకరికి ప్రాణదానం అవుతుందని లేమామిడి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో ఆదివారం ఆమనగల్ లైన్స్ క్లబ్ వారు లైన్స్ క్లబ్ మెంబర్ అంజిరెడ్డి, ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లేమామిడి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, కాసు శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ. ఒకరు ఇచ్చే రక్తంతో మరొకరి ప్రాణం కాపాడవచ్చు అని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సమయానికి రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు . ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, భరత్, రాఘవేందర్, కావాలి నరేష్, రైమత్, హరి శంకర్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు ఆత్మీయ సన్మానం



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ఘట్‌కేసర్ నాయకులు

**ఘట్‌కేసర్, నవంబరు 30, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్‌యాదవ్‌ను ఘట్‌కేసర్ నాయకులు సన్మానించారు. నాగోల్‌లోని శుభం కన్వెన్షన్ హాలులో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్, యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, యాదవ సంఘం అధ్యక్షులు రాజబోయిన యాదగిరియాదవ్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యాసిడ్‌తాగి ఆత్మహత్యాయత్నం

..చికిత్స పొందుతూ మృతి

**ఘట్‌కేసర్, నవంబరు 30, ప్రభాతవార్త:** ఆర్థిక సమస్యలతో ఓపెయింటర్ యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నం చేయగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌కు చెందిన దాణాల సంతోష్ (40) పెయింటర్‌గా పనిచేస్తుండగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో మద్యం అలవాటు చేసుకొని బానిసైగా మారాడు. ఈనెల 28న రాత్రి 8:30 గంటలకు మద్యం సేవించిన తర్వాత అతను ఇంటి మందు యాసిడ్ తాగి ఆత్మహత్యకు ప్రయత్నం చేశాడు. వెంటనే అతని భార్య భవాని సంతోష్‌ను ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలిచారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సంతోష్ శనివారం తెల్లవారుజామున 3:30 గంటలకు మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ ఎ.శేఖర్ తెలిపారు.

# అసైన్డ్ భూమి రైతులకు శాశ్వత పట్టాలివ్వాలి

**..పేదల భూములు లాక్కోవాలని చూస్తే సిపిఎం ఊరుకోదు**
**..సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కడిగాళ్ల భాస్కర్**

**షాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త :** రేగడి దోస్వాడ, మక్తగూడ గ్రామాల్లోని అసైన్డ్ భూమి ఉన్న పేద రైతులకు ప్రభుత్వం వెంటనే శాశ్వత పట్టాలివ్వలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగళ్ళ భాస్కర్ డిమాండ్ చేశారు. షాబాద్ మండల పరిధిలోని రేగడి దోస్వాడ, మక్తగూడ గ్రామాల్లోని అసైన్డ్ భూమి రైతులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల దగ్గర భూములు లాక్కొని బడా పెట్టుబడిదారులకు ఇవ్వాలని దుర్మార్గంగా ఆలోచిస్తుందని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలిస్తామని హామీ ఇచ్చారని, హామీలను వెంటనే అసైన్డ్ భూములు ఉన్న రైతులందరికీ శాశ్వత పట్టాలు ఇచ్చి నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సర్వేనెంబర్ 102 లో గల భూమిలో రైతులు సాగు చేస్తున్న పచ్చని పంట పొలాలు ఉన్నాయని, వ్యవసాయానికి యోగ్యమైనటువంటి భూములను ప్రభుత్వం లాక్కోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పేద రైతులందరూ



రేగడి దోస్వాడలో రైతులతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కడిగాళ్ల భాస్కర్

పొలాలలో బోర్లు వేసుకొని సాగు చేసుకుంటున్నారని, పశుపోషణ ద్వారా సమాజానికి పాల ఉత్పత్తులు చేసి అందిస్తున్న రైతుల భూములు లాక్కోవడం సరికాదన్నారు. ప్రభుత్వం దుర్మార్గమైనటువంటి ఆలోచనను విరమించుకోవాలని లేనిపక్షంలో ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, తాజా మాజీ సర్పంచ్ ఎలుకట్టె రాములు, మాజీ ఉప సర్పంచ్ గుండాల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం..కమనీయం..శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

**-రేపు శ్రీరాధాకృష్ణుల కళ్యాణం**
**-స్వామి రథోత్సవం**
**-పాల్గొన్న ఎంపీ రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి**

ఘట్‌కేసర్, నవంబర్ 30, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో ఆదివారం శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా శిరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞపూజ తదితర పూజలు నిర్వహించారు. శ్రీశివరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు శ్రీసదానంద యోగీశ్వరులు (చింతపండు సంజీవయ్య) ఆధ్వర్యంలో శ్రీఖండవల్లి రమణాచార్యులు, ఎవిఎస్‌ఆర్‌కె.ఆచార్యులు వైదిక బృందం మంత్రోచ్చారణాల మధ్య బ్రహ్మోత్సవాలను ఘనంగా జరుపుతున్నారు. 48వ శ్రీమద్భవద్గీతా జయంతి సందర్భంగా అఖండ హరేరామ నామ సప్తాహము, 506వ శ్రీశివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞాన యజ్ఞము, శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి రజతోత్సవం సందర్భంగా శ్రీసుదర్శన లక్ష్మీ వేంకటేశయాగసహిత బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీసుదర్శన, లక్ష్మీవెంకటేశ యాగం, శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ వేదికపై శ్రీఅలివేలుమంగ, పద్మావతి, శ్రీవెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు వేద పండితుల మంత్రోచ్చారణాలు, భక్తుల గోవిందనామ స్మరణ మధ్య కళ్యాణం జరిపించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లతో పాటు నాయకులు వచ్చి వెంకటేశ్వరస్వామి, రాధాకృష్ణులను దర్శించుకోగా నిర్వహకులు వారిని సన్మానించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్‌లతో పాటు పలువురు దంపతులు పాల్గొని స్వామి, అమ్మవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి కళ్యాణాన్ని తిలకించి ఆలయంలో స్వామి దర్శనం చేసుకున్నారు. డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నప్రసాద వితరణ



ఘట్‌కేసర్‌లో వెంకటేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు (విచ్చేసిన ఎంపీ రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డిలను సన్మానిస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్)



గీతామందిర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

కార్యక్రమాన్ని ప్రారంభించగా పరిసర కాలనీ నుంచి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సోమవారం శ్రీరాధాకృష్ణుల కళ్యాణం, సాయంత్రం ఊరేగింపు జరుగుతుందని భక్తులు పాల్గొనాలని శ్రీమద్భగ్గీతాభక్త సమాజం సభ్యులు కోరారు. సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, సొసైటీ డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మాజీ కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ, జిల్లా బిజెవైఎం అధ్యక్షులు పవన్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, ఎర్రోళ్ల మురళీ, నానావత్ సురేశ్‌నాయక్, ఆలయ కమిటీ సభ్యులు జ్ఞానేశ్వర్, వెంకట్‌రెడ్డి, ఆత్మారాం, వెంకటేశ, నగేశ్‌కుమార్, సత్యనారాయణ, హరగోపాల్, రాంమోహన్, రాజ్‌కుమార్, వెంకటేశ్వర్లు, వెంకన్న, విజయ్, నరేశ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి సాముహిక మహాపడిపూజ

-గుర్రపుబగ్గీపై ఉత్సవమూర్తి ఊరేగింపు

ఘట్‌కేసర్, నవంబర్ 30, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలో ఆదివారం శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. శివారెడ్డిగూడ శ్రీదండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయస్వామి దేవాలయంలోని శ్రీధర్మశాస్తసేవాసమితి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో సాముహిక పడిపూజ వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న అయ్యప్పదేవాలయం నుంచి గుర్రపు బగ్గీపై అయ్యప్పస్వామి ఉత్సవమూర్తిని కేరళ వాయిద్యాలతో అయ్యప్ప శరణుఘోషతో శివారెడ్డిగూడ దేవాయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సన్నధానం స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి పూజను తిలకించారు. పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు స్వామిని దర్శించుకోగా నిర్వహకులు వారిని శాలువాలతో సన్మానించారు. గురుస్వామి మల్లారెడ్డి ఆధ్వర్యంలో స్వామి పంచామృతం, పూలు, పండ్లతో అభిషేకం చేశారు. అయ్యప్పగీతాలతో



అయ్యప్పపూజలో ఎంపీ రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, వజ్రేశ్‌యాదవ్, స్వాములు, భక్తులు

స్వాములు కొలచి పూజలు చేశారు. స్వామియే శరణం అయ్యప్ప అనే స్మరణతో పదెనెట్టాంబడిపై కర్పూరహరతులు వెలిగించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిట లాడింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి అన్నప్రసాద వితరణ చేశారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియానాయక్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఆలయ చైర్మన్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొమురవెల్లి డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు బండారి అంజనేయులు, కడుపొల్ల మల్లేశ, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, నానావత్ సురేశ్‌నాయక్, గురుస్వాములు కొంతం నర్సింహ్మారెడ్డి, దామోదర్, బండారి జగదీశ్వర్‌గౌడ్, గణేశ్‌గౌడ్, బొక్క చెన్నారెడ్డి, దేశం ప్రభాకర్‌గౌడ్, రామతీర్థ, సన్నిధానం స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అస్తమించిన కార్మిక సూర్యుడు

## పాడే మోసిన జాన్ వెస్లీ ప్రముఖులు

**యాచారం, నవంబరు 30, ప్రభాతవార్త:** భవన నిర్మాణ రంగంలో తను తాపీ మేస్త్రీ తాపీ రోడ్డు చెక్క తిప్పితే గాని కుటుంబం గడవని పరిస్థితి భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి తనో పెద్దన్నల తయారయ్యాడు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పరితపించే వ్యక్తుల మారాడు. వారి హక్కుల కోసం పోరాటం చేసి పరితపించారు. అప్పటివరకు తాపీ మేస్త్రీ రంగానికే పరిమితమైన బ్రహ్మన్న వామపక్ష భావజాలానికి ఆకర్షితులై సిఐటియు రంగంలోకి కీలక శక్తిగా ఎదిగారు. ఎర్రజెండా నాయకత్వంలోనే సమస్యలు పరిష్కారం జరుగుతాయని నమ్మిన బ్రహ్మన్న 1999 నుండి సిఐటియు లో పనిచేస్తూ వచ్చారు. ఈ మధ్యకాలంలో తీగ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల కార్మిక వర్గంలో శోక సముద్రంలో సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పాలడుగు భాస్కర్ జిల్లా కార్యదర్శి పి యాదయ్య సిఐటియు ఇతర కార్మిక సంఘాల నేతలు సంతాపం తెలిపారు. ఆయన త్యాగాలను కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు సిఐటియు రంగంలో పనిచేశారు. 2000 సంవత్సరం నుండి బ్రహ్మన్న సిఐటి రంగంలో కీలక భూమిక పోషించారు. బ్రహ్మన్న జీవిత కాలం కార్మిక వర్గానికి అంకితం చేశారు. 2000 సంవత్సరంలో యాచారం సిపిఐఎంల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. సిఐటియు యాచారం మండల కార్యదర్శిగా జిల్లా కమిటీ సభ్యుడిగా పని చేశారు. సిపిఐఎం యాచారం మండల కార్యదర్శిగా పనిచేశారు. నియోజకవర్గం లో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలాలలోని అన్ని గ్రామాలు తిరుగుతూ బైకు యాత్రలు చేసి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున కార్మిక రంగాన్ని సమీకరించారు. జడ్పిటిసి అభ్యర్థిగా యాచారం మండలంలో పోటీ చేసి పార్టీ బలోపేతం చేయడంలో బ్రాహ్మణ కీలక పాత్ర పోషించారు. 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో యాచారం బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో ఆయన సతీమణి పెంద్యాల రాజేశ్వరిని యాచారం సిపిఐఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిపారు. ప్రధాన పార్టీలకు గట్టి పోటీని ఇచ్చారు. అదే సంవత్సరం మండల జిల్లా పరిషత్ సంబంధించిన జడ్పిటిసి ఎన్నికలలో బ్రహ్మయ్య సిపిఐఎం అభ్యర్థిగా పోటీ చేశారు. అధికారంలో ఉన్న టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు గట్టి పోటీని ఇచ్చారు. ఇటీవల జరిగిన సిఐటియు జిల్లా మహాసభల్లో ప్రధాన బాధ్యతల నుండి తగ్గారు. కార్మిక వర్గంలో పనిచేస్తున్న బ్రహ్మన్న ప్రజా



పాడే మోసిన జాన్ వెస్లీ ,పలువురు ప్రముఖులు

కళల పట్ల అమితమైన అభిమానం మక్కువ చూపేవారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడమే కాకుండా కళారూపాల ద్వారా మరింత చైతన్య పరిచేందుకు కృషి చేసేవారు. ఈ కోవాలోనే ఆయన రచయితగా మారారు అనేక పాటలు రాసి కార్మిక వర్గంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రజానాట్యమండలి కళారూపాలకు తన పాటలను రచనల ద్వారా అందిస్తూ మరింత ప్రోత్సహించేవారు. మే డే , కార్మిక దినోత్సవాల రోజులలో కామ్రేడ్ పాషా నరహరిలా వర్ధంతి లలో వారి చరిత్రను వ్యాసంలో రాసి పత్రికలలో ముద్రణకు జర్నలిస్టుగా అప్పుడప్పుడు మారేవారు. కార్మిక వర్గ పక్షపాతి సిపిఐఎం నాయకులు పెంద్యాల బ్రహ్మన్న మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన జాన్ వెస్లీ, సిపిఐఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాల్ కలిసి బ్రహ్మన్న భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి పుష్పగుచ్చాలతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం బ్రహ్మన్న పాడెను అగ్రనేతులందరూ మోశారు. బ్రాహ్మణ మరణం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి వివిధ కార్మిక సంఘాల నాయకులు వేలాది మంది వచ్చి సంతాపం తెలుపుతూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## అయ్యప్ప నామస్మరణమే ఆయుధం

**షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి**

**మహా పడిపూజ హాజరైన షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి**

**షాద్‌నగర్, నవంబరు 30, ప్రభాతవార్త:** అయ్యప్ప స్వామి నామస్మరణమే మహా ఆయుధమని ఈ ఆయుధంతో కామ క్రోధ మదమాత్సర్యాలను వధించవచ్చని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. శంషాబాద్ ఫోర్ట్ గ్రాండ్ రోడ్డులో శ్రీ శ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో కమ్మదనం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొమ్ము అరుణ అంజయ్య గౌడ్ కుమారుడు బొమ్మా వేణు గోపాల్ గౌడ్ గురుస్వామి నివాసం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని సన్మానించి ఆశీస్సులు అందజేశారు. హైమద్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఫరూఖ్ నగర్ మండలం దూసకల్ గ్రామానికి చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ హైమద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా ఈరోజు వారి నివాసం లో వారి కుటుంబాన్ని పరామర్శించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట చందు యాదవ్, జగదీశ్వర్,, దామోదర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, యాదయ్య, అంజి, లక్ష్మణ్, నవీన్ రెడ్డి, మహేష్, యాదిగిరి, యదయ్య, తదితరులు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

